# గాంధీభవన్‌లో - 13 ఆగష్టు 2007, శ్రీ గురుదేవుల ఉపన్యాసం

"వేదశాస్త్రాలకు అంగభూతమైనది, యోగ శాస్త్రం! దీన్ని గురించి ప్రొద్దున్నే శిష్యుడికి ఒక విచిత్రమైన కథ చెప్పారు! అది కథకాదు నిజమే!"

"అది దలైలామాగారితో నేను పరిచయమైన రోజుల్లో ఆయన గురువుగారు తాషీలామా ఉండే వారు! "శంబల-ప్రభువు" గురించి సిద్ధపురుషుడైన ఆయనను ఒక విచిత్రమైన వాస్తు మందిరం కట్టమని లామాలు అందరూ అడిగారు! దాన్ని కొలతలన్నీ కూడా శ్రీచక్రంలాగా లెక్క ప్రకారం వేసి ప్రపంచంలోవున్న జామెట్రీ ఆస్ట్రాలజీ, మేథమెటిక్స్‌లో వున్న సూత్రాలనీ సమీకరించి ఒక రూపాన్ని తయారుచేశారు".

చేశాక దీనికి ముహూర్తం పెట్టి వాస్తు వేశారు! అప్పటికి ఆయన 92 ఏళ్ళవాడు! ఆయనే ప్లాన్ వేశాడు, ముహూర్తంపెట్టాడు - కట్టమన్నాడు!

వీళ్ళు ప్రార్థించారు! "ఇది పూర్తయ్యాక ఆవిష్కారం తమరే చేయాలి!"—అని. "తప్పక చేస్తాను!" అన్నారు.

అది పూర్తవ్వడానికి చాలా టైము పట్టింది! మధ్యలోనే ఆయన పరమపదించారు! శరీరం వదిలేశారు! ఈ లామాలంతా దిగజారి పోయారు! 'తాషీలామా గురువుగారే స్వయంగా తమ చేత్తో ఆవిష్కారం చేస్తానన్నారు! ఇప్పుడు వారు లేరే? ఎట్లా?' కొందరు నాబోటి సాదాసీదా గురువులు 'ఆయన మాట ఎప్పటికీ తప్పదు! దీన్ని పూర్తి చేస్తూ ఆయన పెట్టిన ముహుర్తానికే అన్ని ఏర్పాట్లు చేయిద్దాం' అన్నారు! చేశారు కూడా!

ఆయన శరీరం వదిలేసిన సంవత్సరన్నరకి మందిరం పూర్తి అయ్యింది! అప్పుడు ఈ లామాలంతా భక్తిగా వారి పాదరక్షలు (చెప్పులు) — "షిరిడీలో సాయిబాబా పాదుకలలాగే ఊరే గిస్తారు — ఇప్పటికీ! అలాగే తాషీలామాగారి పాదరక్షలు - ఆయన పల్లకిలో పెట్టి తెరవేసి ఊరేగింపుగా తీసుకువెళ్ళి ఆ మందిరం దగ్గర ఆయన చూసినట్టుగా పల్లకీని దింపారు!

'అందులోంచి ఆయన సశరీరంగా నిజంగానే దిగారు!' ఆశ్చర్యపోయారు, కొందరు భయ పడ్డారు! లోపలికి వెళ్ళాడు. ఆయన పెట్టిన ముహుర్తానికి గంటకొట్టి దీపారాధనచేసి ఆవిష్కారం చేశాడు. గంట ఆగింతర్వాత 10 నిముషాలకి లోపలకొచ్చి "మీరు తీర్థం, ప్రసాదం తీసుకో"మన్నారు. 10 ని॥లు అయింది, 15 ని॥లు అయింది — చివరికి గంట అయింది. ఆయన బయటకి రాలేదు! వీరికి ఆదుర్దా ఎక్కువై తలుపు తీసిచూస్తే లోపల ఆయన—లేరు!

అంటే "నిర్మాణకాయుల"ని యోగంలో ఒక

ప్రత్యేకరకమైన యోగులున్నారు! అంటే వాళ్ల శరీరం యొక్క నిర్మాణాన్ని వాళ్ళంతటవాళ్ళు చేసుకోగలరు! — Fabrication అంటారే అలాగ! అట్లా వాళ్ళు నిర్మించుకోగలరు!

అలా ఎలా సాధ్యపడుతుందంటే - ఒక బిల్డింగ్ అనగానే నాలుగు గోడలు కాదు! ఈ శరీరం ఒక బిల్డింగ్, వాస్తు అంటే శరీరం, దాని లోపల వుండే మనస్సు! దానిలోపల వుండే ప్రాణం — అసలు బిల్డింగ్ ! అందుకని వాళ్ళేం చేశారంటే - అసలు లోపలవున్న తానెవరో తెలుసుకాబట్టి - దీనికి ఆకారం (Shape) అనవసరమని వదిలేశారు!

ఐనా—రూపాన్ని వొదిలేసినప్పటికీ ఇప్పటి మనిషుల్లాగా నశించిపోరు! ఆవిరి, ఆకాశంలో వుంటే వడగండ్లలాగా ఎలాగయితే పడుతుందో అట్లా క్రిస్టల్ గడ్డలుగా వస్తుంది.

దీనికి గుర్జిఫ్ అనే ఒక గొప్ప రష్యన్ గురువు ఉదాహరణ — కొన్నాళ్ళు నేను ఆయన పరోక్ష శిష్యుడిని. శరీరాలు ఎన్నిరకాలు? అంటే మాలిక్యూల్స్‌తో Form అయిన శరీరం Atomic Body, Atomsతో తయారైంది - Electronic Body అంటే Electrons. Atoms కంటే సూక్ష్మమైనవి! అవి సూర్యుడిలో మాత్రమే ఉంటాయి. అవి శరీరాలపై పడి తపస్సు చేత ఎలక్ట్రానిక్ బాడీగా తయారుచేసుకున్నవాడి శరీరానికి నాశనం ఉండదు— అది, Energy body అవుతుంది! **$E=mc^2$** గదా!

వాళ్ళు Energy యే కనుక ఎప్పుడు కావాలంటే అప్పుడు Atomicbody ఏ బాడీ. కావాలంటే ఆ Body తయారు చేసుకుంటారు Asusual. వాడు సిద్ధ పురుషుడనీ, ఆంజనేయుడు అగస్త్యుడు ఇలాంటి వారంతా! నారదుడు వాల్మీకికి కనపడతాడు రామాయణంలో - కృష్ణుడికీ కనపడతాడు, అన్నమయ్యకి వినిపిస్తాడు స్వరాలిస్తాడు. ఇది అబద్ధం కాదు! ఇంత ధైర్యంగా ఎలా చెప్తున్నానంటే వారు నాకు కనపడి కొంత అనుగ్రహమిచ్చారు!

కొన్నాళ్ళు నాడీ గ్రంధాలమీద విపరీతమైన ఆసక్తి ఉండేది! అగస్త్యనాడి, అని కుంభకోణం వెళితే తెలిసింది! అది తీయించాం! యోగమార్గం గురించి తీస్తే అందులో ఫలానా రోజున కుంభకోణంలో కుంభంలో సూర్యుడున్నప్పుడు కుంభయోగి అనే అగస్త్య యోగి యోగం గురించి కుంభరాశిలో శనివున్న వేదవ్యాసుడే ప్రశ్నిస్తాడు! అన్నీ కుంభమే! ఆరోజున చూస్తే పంచాంగంలో కుంభంలో చంద్రుడున్నాడు ధనిష్టలో! ఈ నాడీ గ్రంథం తీసి చదివాను! ఈ కుంభఋషి అంటే అగస్త్యుడు (కుంభ సంభవుడని పేరు) వారి దర్శనమెప్పుడైనా అవుతుందా? అని అడిగాను.

ఈశ్వర వాక్యం అని వేరే "నాడి" వున్నది. అందరి జాతకాలు అందులో రాయరు! మహా వాక్యమని— రాస్తాను వేరేకట్ట తీయాలి అన్నాడు! తీస్తే అందులో నాపేరు వుంది! అందులో శివపార్వతి సంవాదం— లో శివుడు చెప్తాడు పార్వతికి!

అమ్మవారు శివుడిని అడుగుతుంది. "ఈ బిడ్డడు మన సుబ్రహ్మణ్యుడూ, గణపతీ వంటివాడు! స్వయంగా మనకు పిల్లవాడి వంటివాడు. ఈ కుంభయోగం గురించి అడుగుతున్నాడు! ఇతనికి ఏంచెప్తారు?''— అని! ఆయన నా

నక్షత్రం, జాతకం గ్రహస్థితులు నేను ఏమీ ఇవ్వకుండానే ఇచ్చి — "ఇతడు "నాడీ"ఎందుకు తీశాడంటే - ఇతనికి ఉద్యోగం లేక కాదు. ఉద్యోగం గురించి ఆసక్తిలేదు! ఏదో చేస్తున్నాడు కాని వినోదం గురించి నౌకరీ చేస్తున్నాడు. ఇతనికి సమస్త విద్యలూ మనమే నేర్పించాం. మన పిల్లవాడు ఆడుకున్నట్టు! ఇతనికి గురువులేడు. "శిశు లీలా వినోదత్వే". శిశువు గిలక్కాయలతో ఆడుకున్నట్లుగా వీడు కాసేపు జ్యోతిషం, కాసేపు తంత్రం కాసేపు మంత్రంతో ఆడుకున్నట్లు నేర్చుకున్నాడు!

నేను చిన్నప్పటి నుంచీ స్కూలుకి వెళ్ళలేదు! వేదం చదువుకోవడానికి కూడా ఎక్కడికీ వేదపాఠశాలకి వెళ్ళలేదు! తిరుపతిలో వేదసదస్సు జరిగింది! జరిగితే తిరుపతి స్వామి వారిని ఆహుతించారు. పొద్దున్న జన్మదినం గదా — స్వామివారి అనుగ్రహం ఉంటే బాగుంటుందని అనుకున్నాను. వెంటనే ప్రభాకరాచార్యులుగారు తీర్థము ప్రసాదము, బొట్టు తెచ్చిచ్చారు అలా తలచుకుంటేనే! ఒకరోజు శాస్త్రిగారిని ఒకసారి కలిస్తే బాగుంటుందని అనుకుంటే రాజమండ్రికి ఆయనే ఫోన్ చేశారు. శాస్త్రిగారికి వేదవ్యాసగారితో మాట్లాడమని ఎవరు ఫోన్ చేశారు?

"ధీయో యోనః ప్రచోదయాత్"— అంటే

ఆయన బుద్ధుల్ని ఎవరు ప్రేరేపించారు? ఆ పైనుంటాడు— పెద్దశాస్త్రి! కాని వాడు కనపడడు! వాడి కోఆపరేషన్ చాలు! శాస్త్రిగారిచేత మంచి ఉపన్యాసం ఇప్పించమని తలచితే ఇప్పించాడు!

ఎక్కువసేపుండనని చెప్పారట! కాని, వున్నారు— సభంతా అయ్యేదాకా!! చూశారా?

పిల్లవాడు ఆడుకునేబొమ్మ — రిమోట్-కంట్రోల్ (Remote Control)తో కారు నడిపిస్తాడే — అలా! అదే గాయత్రీ మంత్రార్థం!

మనం ఏం ఆలోచిస్తున్నాం? ఏ విషయం చెప్తున్నా దేన్ని ఫలం అర్థంచేసుకుంటున్నాం? అనుకుంటాం. "కర్తృత్వం" అది! Remote Control "ధియోయోనః ప్రచోదయాత్" మన బుద్ధుల్ని ఎక్కడినుంచో ప్రచోదయాత్ - నడిపిస్తు న్నట్టు!

అది స్విచ్ ఆఫ్ అయిపోతే మనం ఉన్న ట్లుండి. ఏదో చెపుదామనుకొని మర్చిపోయాను — అంటాం! ఇప్పుడనుకున్నది మర్చిపోయి అది కొట్టుకుచచ్చినా గుర్తురాదు. ఇది ప్రతీవాడికీ అనుభవమే!

"సత్యం పరంధీమహి." ఓంతత్సత్

అసలు వాదన ఎందుకు మొదలైందంటే గాయత్రీ అధిదేవత స్త్రీయా? పురుషుడా? అని! మన ముదిగొండవారు గాయత్రి వేదమాత "వరదావేదమాతా" అన్నారు! కాని ఇదంతా ధ్యాన శ్లోకం. దానిది, వేదభాషకాదు. గాయత్రీ ధ్యాన శ్లోకం వేదంలోనిదికాదు.

తత్సవితుర్వరేణ్యం— అంటే "వరేణ్యం" పుంలింగం! భర్గోదేవస్య— దేవః అనేదికూడా పురుషశబ్దం! భగవద్గీతలో కూడా అక్షర పరబ్రహ్మ ఓం తత్సత్ గురించి చెప్తాడు! ఓం మిత్యేకాక్షరం బ్రహ్మ— అంటే ఓం అని చెప్పేటటువంటి 'బ్రహ్మ ఏకాక్షరం!'— అది, బ్రహ్మబీజం! ఓం తత్సత్— "అదే సత్యము" అని, ఏది సత్యమో తెలియ కుండా ఓంతత్సత్— అంటే ఎలా సరిపోతుంది?

అంటే బ్రహ్మ జ్ఞానం గురించి చెప్పేటప్పుడు కొన్ని పారిభాషికమైన Technical meanings ఉన్నాయి. తత్‌అంటే Higher level లో ఉండే టటువంటి Infinate level లో ఉండే Absolute **Almighty.** "సత్" అంటే ఇక్కడ మనకెదురు గుండా ప్రత్యక్షంగా, కాలంలాగ, పదార్థం కింద, దేశంకిందా, కనపడే ప్రత్యక్ష సత్యం! "తత్వమసి —త్వం శ్వేతకేతూ! ఆ తత్ అని ఏదైతే చెప్పబడి వుందో గాయత్రిలో — అదే, 'త్వం' అని చెప్పబడింది.

దీనికి బ్రహ్మసూత్రాల్లో మొదటి నాలుగు సూత్రాల్లో వ్యాసులవారు వ్యాఖ్యానించారు. "అధాతో బ్రహ్మజిజ్ఞాసా"—లో అధ అంటే "ఆ—తర్వాత"! ఏతర్వాత? అంటే అన్నీ సైన్సు ప్రశ్నలు! (Technical questions).

భగవద్గీతకు వ్యాఖ్య రాసినవాడు ఏఒక్క డూ వాటి లోతు (Depth) ల్లోకి వెళ్ళిన వాడు లేడు!

తత్‌సత్ అంటే మనం మాట్లాడే సత్యం (Truth) కాదు.

చాలాకాలం యోగం చేశాక నాకుతెలిసింది — మిట్ట మధ్యాహ్నం మీరెప్పుడైనా సూర్యబింబాన్ని చూడటానికి "ట్రై" చేస్తే దాని చుట్టూ కరిగిన వెండి (Silver) లా తళతళా మెరిసిపోయే తేజస్ చక్రం కరోనా (Carona) కనిపిస్తుందే— దాని లోపల గాజులాగా ట్రాన్స్‌పెరెంట్‌లాగా వుండి, కన్ను కనపడదు. మనకి ఎక్కువసేపు చూస్తే కళ్ళు చీకట్లుకమ్ముతాయి. అదే "సత్" అనే "సత్యం"!!! సూర్యాంతర్వర్తియైన— 'సత్యం'!!!

అది ఎలక్ట్రాన్స్ (Electrons)తో తయారైన పదార్థానికూడా మూలతత్వం. అది ఈ భౌతిక ప్రపంచానికి అన్నింటికీ మూలం.

అందులోంచి పుట్టింది "గెలాక్సీ" (Galaxy). ఆ నక్షత్రమండలానికి చుట్టూ — భూమి, చంద్రుడు, గ్రహాలు, నక్షత్రాలు ఇవన్నీ నిత్యం కాలంలా తిరుగుతూవుంటే ఈ, మన "**కాలం**" ఏర్పడుతోంది. అది "**కాలచక్రం**".

అదే నాసదీ—సూక్తంలో వుంది ఆ తిరిగే దానివల్లే సమస్తమూ—కాలంవల్ల ధర్మం, కర్మ — ఏర్పడుతుంది. కర్మంవల్ల సృష్టి ఏర్పడుతుంది. సృష్టివల్ల పుట్టుట, పెరుగుట, నశించుట స్థితి — ప్రళయం అలా సృష్టిస్థితి ప్రళయాలు కలుగుతున్నాయి—"జన్మాద్యస్య-యతః" అనే బ్రహ్మసూత్రంలో జన్మాదులు అంటే — మన జన్మకాదు 'సృష్టి-ఆది'. ఇంకా దాని ముందుండే 'ప్రళయం'. దదాది బ్రహ్మజిజ్ఞాసా. బ్రహ్మజిజ్ఞాస అని పంతులు గారు చదువుతుంటే —"అధ" అంటే 'ఆతర్వాత'. అంటే ఏతర్వాత? అని. "ఆ తర్వాత" అంటే పుస్తకంమొదలుపెడుతూనే "అధ" అంటే ఈ శాస్త్రిగారే బయట పారేస్తారు! "ఈ వ్యాసులవారు పనికిరారు!" అని.

అలా అంటే - బ్రహ్మగురించిన జిజ్ఞాస. ధర్మార్థ కామమోక్షములలో — ధర్మార్థములైన తర్వాత — మోక్షం అని, మనకి ఎలాగూ తెలుస్తుందని ఆయన అలారాశాడు. మన సంగతి మనకిపుడు తెలుసు కదా? అధ అంటే ధర్మార్థ కామములైన తర్వాత మోక్షం అని ఆ "అధ"మీద పాతిక పేజీలు దాకా వ్యాఖ్య రాసారు.

బ్రహ్మ అని చెప్పబడింది ఏమిటి? "పర బ్రహ్మ" అంటే ఏమిటి? పరమాత్ముడంటే ఏమిటి?

ఇవి చాలారోజులుగా నాకు డౌటుగా వుండేది! తల కొట్టుకొని కొట్టుకొన్నాక నాకు "ఇన్ ట్యూషన్" (Intution) వుండేది. "ఇది - ఫలానా పుస్తకంలో దొరుకుతుందని చెయ్యిపెట్ట గానే అదే పుస్తకం చేతికి దొరికింది". తియ్యగానే అర్జునుడు శ్రీకృష్ణుడిని ఇదే అడుగుతాడు ఆ పేజీయే వచ్చింది.

"కింతత్ బ్రహ్మ కిమధ్యాత్మ..." అన్న శ్లోకంలో కింతత్ బ్రహ్మ — అంటే ఏమిటి?

కిమాధ్యాత్మ కింకర్మ పురుషోత్తమ. అధి భూతంచ కింప్రోక్తం — అధి దైవం కిముచ్యతే? అధి భూతం అంటే ఏమిటి?

అంత దూరం వెళ్తేనే ఆ సూర్యాంతర్వర్తి యైన "సత్" అనే వస్తువు అసలు సత్తువు కలిగిన Essence of All that Is ఐన సత్యం — సత్య మార్గంలోని సత్‌పదార్థం — అది నాసదీ సూక్తంలో!

"అసదాసీత్ నాసదాసీత్" — ఈ జగత్తు ఏర్పడేటప్పుడు సత్‌గానూ లేదు. అసత్‌గానూ లేదు. సదసత్యములకు పైన ఉండేటటువంటి ఆ Super Atomic పదార్థం Matter, Time, Energy Life, Mind అన్నీ కలిసిపోయివుంటాయే అది "ప్రధానమని" పేరు. అంటే Essential గా ఈ World లో వున్నవన్నీ కలిపేస్తే ఏదౌతుందో అది!

అందులోంచి "అన్నీ" అంటే పాలుతోడు పెడితే పెరుగు నీళ్ళు అన్నీ వచ్చినట్టుగా విభాగమేర్పడుతుంది.

ఈ వేదాల్నిలా తెలియాలంటే ఈ విధమైన సంగ్రహం కలపడం తెలియాలి! సంయోగం, యోగం, సంయోగాత్మకమే యోగం. మనస్సు లోంచి ఇంద్రియాలు, ఇంద్రియాల నుంచి మన Faculties నుంచి మనస్సు యొక్క స్విచ్ — థాట్స్ వచ్చి నట్టుగానే సమస్త శాస్త్రాలూ వుంటాయి. అందువల్ల ఈ సమస్త "శాస్త్రాల— సంగ్రహం". ఈ సింతసిస్ (Synthesis) ఐన వేదమంత్రం వుంది.

శిక్ష అంటే స్వరం చెప్పే శాస్త్రం జ్యోతిషాక్షో, జ్యోతిషమంటే కన్ను, నిరుక్తః శ్రవణ శ్శయః శ్రవణం అంటే ఒక మాట కంటే దాని అర్థం మనకి వాచించేటటు వంటి కెపాసిటీ దొరుకుతుంది. ఇవన్నీ కలిసి మన శరీరంలో ఏర్పడినట్లుగా పాదములు హస్తములు, శ్రవణం వేద పురుషుడి యొక్క శరీరం అన్నమాట. అది విష్ణుపురాణంలో శ్రీకృష్ణభగవానుడవతరిస్తుంటే దేవతలు ప్రత్యేక్షమై అన్నదేమిటంటే - దేవా! ఈ సమస్త నక్షత్ర మండలాలూ రోమకూపాలు! అనంత కాలం నీ స్వరూపం అని పురుషసూక్తాన్ని సంగ్రహంగా, చెప్పి అటువంటి పరమ పురుషుడు జన్మలేనివాడు లోకానికి Unity గురించి చెప్పడం కోసం జన్మిస్తాడు. అనుగ్రహాయ భూతాం ధత్తే నా రూపం — అని ఒక రూపం ధరించనటు వంటి దశ Unity భాసించడం, ఆ 'యూనిటీ' పేరు "పురాణం"!

ఆద్యం పురాణ మేకైకం. ఒక్కటే వుంది ఆద్యమైన పురాణం. వేదాస్త్యస్య వినిస్రుతా.

"వేదములు అందులోంచి పుట్టాయి." ఇతి హాస పురాణాభ్యాం వేదం సముపబృంహితం. ఆ

వేదార్థాల్ని ఇతిహాస ఉపపురాణాలతో మనకి కామెంటెరీస్ — కింద వ్యాసులవారిచ్చారు. వేదాల్ని "వ్యసించారు", గనుక వ్యాసులు!

వ్యాసం అంటే ఏమిటి సర్కిల్ గీస్తే అందు లోంచి రేడియస్ నించి వచ్చేది వ్యాసం. ట్రూత్‌ని కొలిచేది సెంటర్, ఆఫ్ ది సర్కమ్‌ఫరెన్స్‌కు సెంటర్ ఆత్మ! అందువల్ల వ్యాసం వశిష్ఠనప్తారం. దాని ఈ అర్థం వదిలేస్తారు. ఈ విధంగా సమస్త శాస్త్రాల యొక్క సమగ్ర స్వరూపం.

వేదమనగా మల్టిపుల్ మీనింగ్ వంటి ట్రూత్. ఒక బిల్డింగ్‌ని చూసాం. ఏం చూసారు? ఫ్రంట్ చూసాం. వెనక్కెళ్తే మళ్ళీ అంతే వుంటుంది. పక్కకెళ్తే ఇంకా అంతవుంటుంది. లోపల మయసభలాగా వుంటుంది. అట్లాగా Universal లో Truthతో ఎన్ని పాసెస్ వున్నాయో అన్నిటినీ సమగ్రంగా చూస్తేనే సమగ్రమైన పరిపూర్ణమైన జ్ఞానం కలుగుతుంది. అది హేద్యం అంటే తెలుసుకోదగినది. కాబట్టి వేదం. ఇది వేదార్థ సంగ్రహం అని భగవద్రామానుజులు సూత్రప్రాయంగా చెప్పారు. అది మీకు సూచనా ప్రాయంగా అందిస్తున్నాను.

సత్యం అంటే ఏమిటి? ఓం తత్‌సత్ అంటే ఏమిటి? తపస్సు వల్ల స్వాధ్యాయాలు - అనగా తపసా బ్రహ్మచర్యేణా! తపస్సు వల్ల బ్రహ్మచర్యం వల్ల గురుసుశ్రూష వలన దీనిని అర్థం చేసుకోగలరు — అంటే, మనకే తెలుస్తుంది గదా? గురువు ఎందుకు అని అడిగాడు ఒకాయన! నీకే తెలుస్తుందా? నీకర్థమయ్యే లాగా చెపుతాను విను! రోజంతా పనిచేస్తావు! ఆఫీసులో పనిచేసి ఇంటికొచ్చేసి ఏం చేస్తాం? చొక్కా ఇప్పేసి మేకుకి తగిలిస్తాం! ఆ "చొక్కా మనం తొడుక్కున్నదేగదా? మేకు లేకుండా నిలబడదా?'' — అంటే మనలోని అహంకారం తీసేసి ఏ మేకుకి తగిలిస్తామో అది గురువు. ఇదే గురుసుశ్రూష!

(సశేషం)


# సాధనా రహస్యాలు

వెల : రు.36/-

రచన : డా. వేదవ్యాస, IAS, D.Litt.

ఇందులో — సాధన అంటేఏమిటి? సాధనలో ఆత్మపరిశుద్ధి, యజ్ఞము — నిస్వార్థకర్మ, **శరీరంలో యజ్ఞం** ఎలా జరుగుతుంది? **సమస్త విశ్వమూ** భగవంతునిగాచూసే సాధన — విశ్వమంతా ఆయన శరీరమే, శరీరమే జగత్తు, శరీరంలో కాలము, యోగాభ్యాసంద్వారా సాధన, శరీరమే — దేవాలయము, పూజావిధానము, ధ్యానము, యోగరహస్యాలు — హిందూ దేవతల ఆకారాలు, యోగరహస్యాలు — శ్వాస, క్రియాయోగం ఇంకా... ఇంకాఎన్నో!

కాపీలకు :- సెక్రటరీ, USCEFI, ప్లాట్ నెం.56, రోడ్డు నెం.8, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033.